మెండెం రమాజ్యోతి జన్మదిన వేడుకలు

రమాజ్యోతి పుట్టినరోజు కేక్‌ను కట్ చేస్తున్న అభిమానులు

ఖమ్మం సిటీ, ఆగస్టు 31 : నగరంలోని బిలీఫ్ హాస్పిటల్ అధినేత్రి, ప్రముఖ పారిశ్రామికవేత్త మెండెం రమాజ్యోతి జన్మదిన వేడుకలను శనివారం నిర్వహించారు. తలసేమియా బాధిత చిన్నారుల కోసం ఆమె అభిమానులు 50 యూనిట్ల రక్తదానం చేశారు. ఆ తర్వాత ఖమ్మంలోని జీవన సంధ్య వృద్ధాశ్రమంలో 100 మంది వృద్ధులకు అన్నదానం చేసి బిలీఫ్ హాస్పిటల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో డాక్టర్లు రోహిత్ మువ్వా, శృతి మువ్వా, అనిత, రుక్సానా బేగం, కేవీ రమణ, ఏకేవీ రామన్, తుషార్ దేశ్‌ముఖ్, మణిదీప్, భానుచంద్ర, బిలీఫ్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

డీసీసీబీ పరిణామాలపై మంత్రి ఆరా

అవకతవకల ఆరోపణపై విచారణకు ఆదేశం

ఖమ్మం వ్యవసాయం, ఆగస్టు 31 : డీసీసీబీలోజరుగుతున్న పరిణామాలపై ఆరా తీసిన రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. దీనిపై విచారణ చేపట్టి నివేదిక అందజేయాలని శనివారం ఆదేశాలు జారీ చేశారు. రూ.78 లక్షల స్వాహాలో సీఈవో, జీఎంల పాత్రపై వస్తున్న ఆరోపణలపై విచారణ చేపట్టి.. పూర్తి నివేదిక అందజేయాలని టీజీ కాబ్ ఎండీ గోపి, రాష్ట్ర సహకార శాఖ డైరెక్టర్ ఉదయ్‌కుమార్‌లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. విచారణలో ఎవరైనా అవకతవకలకు పాల్పడినట్లు రుజువైనా లేదా బ్యాంకు సొమ్ము దుర్వినియోగమైనట్లు తేలినా వెంటనే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ పథకాన్ని వర్తింపజేసే సందర్భంగా డీసీసీబీ, పీఏసీఎస్‌ల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల చాలా మంది రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. పలుమార్లు హెచ్చరించినా పని తీరు మెరుగుపరుచుకోని అధికారులను ఇకముందు ఉపేక్షించేది లేదన్నారు.

'స్వేచ్ఛ ముసుగులో విచ్చలవిడితనం'

సమావేశంలో మాట్లాడుతున్న అస్మా అన్జుమ్

ఖమ్మం సిటీ, ఆగస్టు 31 : స్వేచ్ఛ పేరుతో దేశంలో విచ్చలవిడితనం పెరిగిపోతోందని జమాఅతె ఇస్లామీ హింద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్ అన్నారు. శనివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో ఆమె మాట్లాడుతూ.. ప్రజల్లో అవగాహన పెంచేందుకు సెప్టెంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు దేశవ్యాప్త జాగృతి ఉద్యమం నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో సంఘం నాయకురాలు అస్ఫియ అన్జుమ్, హుస్సేన్‌బీ, ఖాసిమ షాహిన్, సమీనా, నుసరత్, హాజీర సదఫ్, నాజియా తబస్సు, ఫర్జానా, నసీమా, జహీరా, నూర్జహాన్ ఆరిఫా, ఫాతిమా పాల్గొన్నారు.

ఖమ్మం టీటీ విద్యార్థులకు అవార్డు

ఖమ్మం సిటీ, ఆగస్టు 31 : ఖమ్మం టేబుల్ టెన్నిస్ విద్యార్థులకు శుక్రవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో 'తెలంగాణ అప్‌కమింగ్ ప్లేయర్స్' అవార్డును ప్రదానం చేశారు. 11 సంవత్సరాల విభాగంలో నగరానికి చెందిన షేక్ ఫైజల్, అనెం ఉజ్వల్, బొంతు సాయి శివాని, కోటగిరి హితేష్, ఈ హరి, 13 సంవత్సరాల విభాగానికి చెందిన గౌరిశెట్టి చార్విక్, అనస్, బిగినర్స్ విభాగం నుంచి అనుముల శ్రీయాన్ బాలసాని హారిక, శ్రీలక్ష్మి, బాలసాని తనమైశ్రీలకు రాష్ట్ర టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ప్రకాష్‌రాజు, టీటీ ఫర్ లైఫ్ సభ్యులు దీపేష్‌సింగ్, నరేష్‌రెడ్డి, రాము, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలసాని విజయ్‌లు పురస్కారాలను అందజేశారు. అదేవిధంగా పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన ఖమ్మం నగరానికి చెందిన పరిటాల జ్వలిత్, పిట్టల మోహిత్ కృష్ణ, అనెం యశ్వంత్, ఈ తరుణ్, జంగాల గౌరీ అర్జున్‌లను ప్రత్యేకంగా అభినందించారు. ప్రధాన కోచ్ సాంబమూర్తిని, విద్యార్థులను జిల్లా యువజన, క్రీడల అధికారి టీ సునీల్‌రెడ్డి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టా శంకర్, క్రిస్టోఫర్, జిల్లా టీటీ గౌరవాధ్యక్షుడు డాక్టర్ కూరపాటి ప్రదీప్, డాక్టర్ జొన్నలగడ్డ శశికుమార్, డాక్టర్ సుమంత్, డాక్టర్ ప్రవీణ్, కోటగిరి ప్రవీణ్, జానీపాషా, నాగరాజు దేవర, సంపెట ఉపేందర్, పిట్టల కామేశ్వరి, సాయి శివ అభినందించారు.

భారీ వర్షాల నేపథ్యంలో అధికారుల అలర్ట్

ఖమ్మం రూరల్, ఆగస్టు 31: రెండు రోజుల నుంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల అధికారులు అలర్ట్ అయ్యారు. మండల ప్రకృతి వైపరీత్యాల మండల కమిటీ సహాయక చర్యలకు ప్రత్యేక అధికారులను కేటాయిస్తూ శనివారం ప్రకటన విడుదల చేసింది. ఎంపీవో 9908168675, ఎంపీడీవో 9440906914, తహసీల్దార్ 9849906080, సబ్ ఇన్‌స్పెక్టర్ 8712659126, వైద్యాధికారి 9885559239, ఎలక్ట్రికల్-పల్లెగూడెం 9491058655, ఎలక్ట్రికల్- ఏదులాపురం 9440811546, ఎలక్ట్రికల్-ఆరెంపుల 9866699526, ఏఈ ఇరిగేషన్-1 8247078428, ఏఈ ఇరిగేషన్-2 9701367400, ఏఈ ఇరిగేషన్-3 8374534466

వైజీకే మూర్తి సేవలు అమోఘం..

ప్రభుత్వ డైట్ కళాశాలలో ఇంగ్లిష్ లెక్చరర్‌గా పనిచేస్తూ శనివారం ఉద్యోగ విరమణ పొందిన వైజీకే మూర్తి సేవలు అమోఘమని డైట్ ప్రిన్సిపాల్ సామినేని సత్యనారాయణ కొనియాడారు. లెక్చరర్స్ బాలమురళి, పద్మ, సత్యనారాయణ, శ్రీనివాసరాజు, ప్రసాద్, ఎర్రమల శ్రీనివాసరావు, నగేష్, మాధవరావు, నవీన్, పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
ADMISSIONS
★Seats available in Engineering, Medical & other Courses in Colleges of Hyderabad. Contact: 7799111873, 7799111874.
NT-333107-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

డయల్ యువర్ సత్తుపల్లి డీఎం ప్రోగ్రాం

సత్తుపల్లిటౌన్, ఆగస్టు 31: సత్తుపల్లి డిపోలో డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం శనివారం సాయంత్రం 3నుంచి 4 గంటల వరకు నిర్వహించారు. కార్యక్రమానికి 15 మంది వివిధ రకాల సలహాలు, సమస్యలను డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి దృష్టికి తీసుకువచ్చారు. సత్తుపల్లి నుంచి ఒక దివ్యంగ వ్యక్తి ఫోన్ చేసి తనకు ఉన్న సదరం సర్టిఫికెట్‌లో ఆంధ్రప్రదేశ్ అని ఉందని, తెలంగాణ ఉంటేనే బస్సు పాస్ ఇస్తారా అని అడగ్గా వెంటనే స్పందించిన డిపో మేనేజర్ బస్‌పాస్ ఇవ్వడానికి ఎలాంటి అభ్యంతరం లేదని, సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు తీసుకొని వచ్చి బస్ పాస్ పొందవచ్చని తెలిపారు. అసిస్టెంట్ మేనేజర్ పీ.విజయశ్రీ పాల్గొన్నారు.

ఎడతెరిపి లేని వాన.. నిండిన చెరువులు, కుంటలు

చింతకాని: నాగులవంచ-ముష్టికుంట్ల వద్ద పారుతున్న నీరు, ఎర్రుపాలెం: ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎర్రుపాలెం : ఇళ్లలోకి చేరిన వర్షపునీరు

పెనుబల్లి, ఆగస్టు 31: బంగాళాఖాతం అల్పపీడన ప్రభావంతో శనివారం మండల వ్యాప్తంగా భారీవర్షం కురిసింది. గంగదేవిపాడు- పెనుబల్లి మధ్య వాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మరో మూడు రోజుల పాటు భారీనుంచి అతిభారీగా వర్షాలు ఉన్నాయని తెలపడంతో ప్రజలు అత్యవసరమైతేనే ఇళ్ల నుంచి బయటకు రావాలని తహసీల్దార్ గంటా వరప్రసాద్, ఎంపీడీవో అన్నపూర్ణ, పోలీసు సిబ్బంది సూచించారు.

వేంసూరు మండలంలో..

వేంసూరు, ఆగస్టు 31: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని గ్రామాల్లో చెరువులు నిండి జలకళను సంతరించుకున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మండలంలోని ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు 22.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

మధిర మండలంలో..

మధిర, ఆగస్టు 31: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మున్నేరు ఉధృతంగా ప్రవహించడంతో జగ్గయ్యపేట- బోనకల్లు, బోనకల్లు- ఖమ్మం రోడ్డు మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి.

నాగులవంచ-బోనకల్ రాకపోకలు బంద్

చింతకాని, ఆగస్టు 31 : రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, కుంటలన్నీ అలుగు పారుతున్నాయి. మండల వ్యాప్తంగా 24గంటల్లో 55.8మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. బండిరేవు వాగు పొంగి రోడ్డుపైకి వరద చేరడంతో అధికారులు నాగులవంచ-బోనకల్ ప్రధాన రహదారి మధ్య రాకపోకలు నిలిపివేశారు.

ఎర్రుపాలెం మండలంలో..

ఎర్రుపాలెం, ఆగస్టు 31: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీవర్షం కారణంగా రేమిడిచర్ల కొండ వాగు ఎన్సీకాలనీవాసులు ఇళ్లు ముంపుకు గురయ్యాయి. తహసీల్దార్ మన్నె ఉషాశారద 30 కుటుంబాలను కమ్యునిటీహాల్‌కు తరలించారు. మరికొన్ని కుటుంబాలను సురక్షిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎంపీడీవో, ఎస్ఐ సురేష్, ఆర్ఐ రవికుమార్ ముంపు ప్రాంతాన్ని పరిశీలించారు.

కొణిజర్ల మండలంలో..

మండలంలో శుక్రవారం రాత్రి నుంచి శనివారం సాయంత్రం వరకు ఎడతెరిపి లేని వర్షం కురిసింది. తీగలబంజర సమీపంలోని పగిడేరు వాగు, అంజనాపురం సమీపంలోని పెద్దఏరు ఉధృతంగా ప్రవహించింది. మండల వ్యాప్తంగా 61.2 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు.

పెనుబల్లి: వీఎం బంజరలో కురుస్తున్న వర్షం

వేంసూరు: నిండిన పచ్చగన్నేరుకుంట

కూసుమంచిలో కురుస్తున్న వర్షం

కొణిజర్ల : ఉధృతంగా ప్రవహిస్తున్న పగిడేరు వాగు, తిరుమలాయపాలెం: అలుగుపోస్తున్న పాతర్లపాడు ఊరచెరువు, మధిర: రోడ్లపై నిలిచిన వర్షపునీరు

యూడైస్‌పై అవగాహన

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 31 : నగరంలోని జిల్లా సైన్స్ మ్యూజియంలో శనివారం ఎంఐఎస్, సీసీఓలకు యూడైస్‌పై అవగాహన కల్పించారు. యూడైస్‌లో పొందుపరిచే ప్రతి అంశంపై పూర్తి అవగాహన ఉండాలని, డీసీఎఫ్ పత్రాన్ని పరిశీలించాలని సూచించారు. మండలంలో హెచ్ఎంలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా అకడమి క్ మానిటరింగ్ అధికారి కేశవపట్నం రవికుమార్, అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ భానుప్రకాష్, ప్లానింగ్ కోఆర్డినేటర్ సీహెచ్ రామకృష్ణ పాల్గొన్నారు.

బూడిదెంపాడులో ఆర్టీసీ కార్గో సేవలు ప్రారంభం

రఘునాథపాలెం, ఆగస్టు 31 : మండల పరిధిలోని బూడిదంపాడు గ్రామంలో ఆర్టీసీ కార్గో లాజిస్టిక్ సేవలు అందుబాటులో వచ్చాయి. కార్గో సేవా కేంద్రాన్ని పవర్ గ్రిడ్ చీఫ్ మేనేజర్ ఏ పవన్‌కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలకు సూచించారు. లాజిస్టిక్స్ ఎగ్జిక్యూటీవ్‌లు కే హరి, వీ భద్రం, ఏజెంట్ గౌస్ పాషా పాల్గొన్నారు.

గణితంపై మెళకువలు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 31 : ఖమ్మం నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గణిత అష్టావధానంలోని అంశాలను ప్రస్తావిస్తూ శనివారం డాక్టర్ అడ్లూరు నరసింహామూర్తి మెళకువలు నేర్పించారు. మ్యాజికల్ మెథడ్స్, లాజికల్ అంశాలను వివరించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థునులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పద్మావతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లిష్, కామర్స్‌లో రెండు, తెలుగు, హిస్టరీ, మ్యాథ్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, బాటనిలో ఒకటి చొప్పున ఖాళీలున్నాయని పేర్కొన్నారు. సెప్టెంబర్ 3వ తేదీలోగా దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

వర్షంతో నర్సరీలో కూలిన స్తంభం

కూసుమంచి, ఆగస్టు 31: ఎడతెరపు లేని వర్షంతో కూసుమంచి మండలం ధర్మాతండా క్రాస్ రోడ్డు వద్ద ఉన్న పద్మ నర్సరీలో 11 కేవీ లైన్ స్తంభం పడిపోవడంతో అందులో పనిచేస్తున్న కమ్మరికుంట్ల నాగరాజుకు విద్యుత్ షాక్ తగిలింది. స్తంభంసా వైర్లు మెల్టై ఫీజ్ కొట్టివేయటంతో పెద ప్రమాదం తప్పింది.

రైతులకు ఇబ్బందులు కలగొద్దు..

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

మార్కెట్ యార్డులో పెసర్లను పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం వ్యవసాయం, ఆగస్టు 31 : మార్కెట్‌కు పంట ఉత్పత్తులను తీసుకొచ్చే రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శనివారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెసర్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మంత్రి.. రైతులు విక్రయానికి తీసుకొచ్చిన పెసర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మద్దతు ధర ప్రకారం పెసర్లు కొనుగోలు చేయాలన్నారు. దళారులు, ఇతర ట్రేడ్ లైసెన్స్‌లు కొనుగోలు కేంద్రం వద్ద క్రయవిక్రయాలు చేపట్టవద్దన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా మార్క్‌ఫెడ్ మేనేజర్ సునీత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

డైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

ఖమ్మం, ఆగస్టు 31 : ఖమ్మం నగరాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం నగరంలోని 34వ డివిజన్‌లో ఉన్న బురదరాఘవపురంలో రూ.195 లక్షల వ్యయంతో నిర్మించనున్న మేజర్ స్మార్ట్ వాటర్ డ్రైన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నిర్మాణపనులు నాణ్యతతో, నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. రోజువారి పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, మున్సిపల్ ఈఈ కృష్ణలాల్, అధికారులు పాల్గొన్నారు.

గణేష్ మండపాలకు జాగ్రత్తలు పాటించాలి

మధిర, ఆగస్టు 31: గణేష్ మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్‌రావు అన్నారు. శనివారం మధిర పట్టణ పోలీస్‌స్టేషన్‌ను ఆయన సందర్శించారు. వినాయక చవితిని పురస్కరించుకొని గణేష్ విగ్రహాల అనుమతి కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు మొదలైన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు, శాంతి కమిటీ సహకార సమావేశాన్ని ముందుగానే నిర్వహించాలని సూచించారు. గణేష్ విగ్రహాల ఊరేగింపు, నిమజ్జన ప్రదేశాలు, రోడ్డు మార్గాలను సందర్శించి సంబంధిత అధికారుల సమన్వయంతో అవసరమైన మరమ్మతు పనులను ముందుగానే పూర్తి చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. అధికారులందరినీ సమన్వయం చేసుకుంటూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రణాళికతో ముందుకెళ్లాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సై సంధ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే మండపాలు ఏర్పాటు చేయాలి

చింతకాని, ఆగస్టు 31: వినాయక మండపాలు దరఖాస్తు చేసుకోనే కమిటీ నిర్వాహకులు నిబంధనలు పాటించాలని ఎస్సై షేక్ నాగుల్‌మీరా అన్నారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్, విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పనిసరి అని అన్నారు. నిబంధనలుకు విరుద్ధంగా ఉత్సవాలు నిర్వహిస్తే నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

చింతకాని, ఆగస్టు 31 : పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని శ్రీఆదర్శ కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్‌కుమార్ శనివారం అన్నారు. ప్రజ్ఞావికాస్ సంస్థ ఖమ్మంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయానికి చెందిన జక్కుల నవనీత్ జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించాడు. సెప్టెంబర్ 2న రాష్ట్రస్థాయిలో జరగబోయే కార్యక్రమంలో ప్రతిభ కనబరచాలని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. అనంతరం విజేత నవనీత్‌ను సన్మానించారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో విద్యార్థులకు ఎన్నికలు

కొణిజర్ల, ఆగస్టు 31: మండలంలోని తనికెళ్లలో గల తెలంగాణ గిరిజన బాలికల డిగ్రీ కళాశాలలో శనివారం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీవాణి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు ఏ విధంగా నిర్వహిస్తారో, అదేపద్ధతిలో ఎన్నికలు నిర్వహించామన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

డీసీఎంఎస్ ఆస్తులను పరిరక్షిస్తాం..

డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్

ఖమ్మం వ్యవసాయం, ఆగస్టు 31 : ఖమ్మం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న డీసీఎంఎస్ ఆస్తులను పరిరక్షిస్తామని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ తెలిపారు. శనివారం నగరంలోని డీసీఎంఎస్ కార్యాలయంలో పాలకవర్గం సమావేశం జరిగింది. చైర్మన్ మాట్లాడుతూ ఇటీవల మధిర ప్రాంతంలో కొందరు వ్యక్తులు డీసీఎంఎస్ భూమిని ఆక్రమించడానికి ప్రయత్నం చేశారని, పోలీస్ అధికారుల సహకారంతో అక్రమణలు జరగకుంగా అడ్డుకున్నామని అన్నారు. డైరెక్టర్లు నాగుబండి శ్రీనివాసరావు, పరుచూరి రవికుమార్, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, కోటయ్య, ఎట్టయ్య, బిజినెస్ మేనేజర్ సందీప్‌కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఉషు పోటీలకు జిల్లా జట్ల ఎంపిక

ఖమ్మం సిటీ, ఆగస్టు 31 : మంచిర్యాలలో ఆదివారం జరుగనున్న 4వ రాష్ట్రస్థాయి సీనియర్స్ ఉషు పోటీల్లో పాల్గొనే మహిళలు, పురుషుల జిల్లా జట్లను ఎంపిక చేశారు. పొడకంటి పవిత్రాచారి(ఈవెంట్స్) నాన్ క్వాన్, నాన్-దావో, నన్-గున్, పొడకంటి సత్యజిత్‌చారి తైజి-క్వాన్, తైజి-జియాన్ విభాగాల్లో తలపడనున్నారు. అలాగే సాన్ ధ-ఫ్రీ స్పారింగ్ విభాగాల్లో బోడ హర్షవర్ధన్(52 కేజీల విభాగం), గూటి శివాజి(56 కేజీలు), రుద్రతేజ్(60 కేజీలు), షేక్ తాజుద్దీన్(65 కేజీలు), పి.వెంకటేశ్వర్లు(90 ప్లస్) విభాగాల్లో బరిలోకి దిగనున్నారు. కాగా.. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను డీవైఎస్‌వో టి.సునీల్‌రెడ్డి శనివారం ప్రత్యేకంగా అభినందించారు. పతకాలు సాధించి జిల్లాకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉషు కోచ్ పి.పరిపూర్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

నిండు కుండలా పాలేరు ..పెరుగుతున్న వరద

23 అడుగుల పూర్తి స్థాయి నీటి మట్టంతో నిండుకున్న పాలేరు రిజర్వాయర్

కూసుమంచి, ఆగస్టు 31: పాలేరు రిజర్వాయర్ నీటి మట్టం క్రమంగా పెరుగుతుంది. పూర్తి స్థాయి నీటి మట్టం 23 అడుగులు కాగా శనివారం రాత్రికి 22.5 అడుగులకు చేరుకుంది. సాగర్ నుంచి ఎడమ కాలువకు వచ్చే నీటిని నిలిపివేశారు. దేవలపల్లి రిజర్వాయర్ నుంచి 4000 క్యూసెక్కుల నీటిని పాలేరుకు వదులుతున్నారు. పాలేరు పరీవాహక ప్రాంతంలో వర్షాలతో వరద చేరడంతో ఆదివారం ఉదయం వరకు అలుగు పడే అవకాశం ఉందని, అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. పాలేరుకు 5,192 క్యూసెక్కులు వచ్చి చేరుతుండగా, మిషన్ భగీరథకు 135 క్యూసెక్కులు, చానల్‌కు 75 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 1532 క్యూసెక్కులు, నందిగామ బ్రాంచ్ కాలువకు 128 క్యూసెక్కులు, మంగాపురం 50 క్యూసెక్కులు, క్రాస్ రెగ్యులేటర్ 178 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

ఎలాంటి ఇబ్బంది లేదు: సీఈ విద్యాసాగర్

పాలేరుకు వరద వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేదని చీఫ్ ఇంజినీర్ విద్యాసాగర్, ఈఈ మంగలపుడి వెంకటేశ్వర్లు తెలిపారు. వరద వచ్చినా ఆటోమేటిక్ గేట్ల ద్వారా కిందకు వరద వెళ్తుందన్నారు. పాలేరు చుట్టు గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేశామని తెలిపారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్

కొణిజర్ల, ఆగస్టు 31: కురుస్తున్న భారీవర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి తహసీల్దార్, ఎంపీవోతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, మండల పరిషత్, ఇరిగేషన్, వైద్య, విద్యుత్ అధికారులు రాత్రి సమయాల్లోనూ అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. అత్యవసర పరిస్థితి ఎదురైతే డిపార్ట్‌మెంట్ అధికారుల సెల్‌నెంబర్లను సోషల్‌మీడియా ద్వారా పంపించి బాధితులకు ఫోన్ చేసేలా చైతన్య పర్చాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ తఫాజుల్ హుస్సేన్, ఎంపీవో రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లి ఆసుపత్రి సందర్శన

పెనుబల్లి, ఆగస్టు 31: పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం ఖమ్మం మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ సందర్శించారు. విషయం తెలుసుకున్న ప్రజాసంఘాల నాయకులు వచ్చి ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశ బూరు. ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరడంతో నూతన ఆస్పత్రిని మంజూరుకు, కృషి చేయాలని, ఆసుపత్రిలో సరిపడా వైద్యులను నియమించాలని కోరారు. కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కాటినేని శ్రీనివాసరావు, సీపీఎం నాయకులు చలమాల విఠల్‌రావు, గాయం తిరుపతిరావు, బీసీ సంక్షేమ సంఘం నాయకుడు పంతంగి వెంకటేశ్వరరావు, నాయకపోగు సంఘ నాయకులు రాజిని, రాంబాబు, పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలి

కూసుమంచి(నేలకొండపల్లి), ఆగస్టు 31: క్యాన్సర్ మహమ్మారి నుంచి పేదలను రక్షించాలంటే ప్రజల్లో అవగాహన కల్పించాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. నేలకొండపల్లిలో ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సహకారంతో శనివారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. క్యాన్సర్‌పై అవగాహన లేకపోవడంతో అనేక మంది భయపడుతూ ఆందోళన చెందుతున్నారు. ప్రజల అ